
సూర్య 17వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 21, మే 2024 పేజీలు - 8


# ప్రారంభమైన నృసింహ జయంతి ఉత్సవాలు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జయంతి ఉత్సవాలు సోమవారం ఉదయం స్వస్తి వాచనం, విశ్వక్సేన పూజలతో అర్చకులు శ్రీకారం చుట్టారు. అలాగే లక్ష కుంకుమార్చన తిరు వెంకటపతి అలంకార సేవలో మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం వేళ అంకురార్పణ హవనం, గరుడ వాహనం, పర వాసుదేవా అలంకార సేవలో మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శమిచ్చారు. అలాగే యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ పాత గుట్ట లక్ష్మీ నరసింహ స్వామిలో కూడా యధా విధిగా జయంతి ఉత్స వాలు కొనసాగాయి. ఈనెల 22వ తేదీన మహా పూర్ణోహుతి, సహస్ర కళాభి షేకం, నరసింహ జయంతి, నరసింహ ఆవిర్భావం, మహానివేదన జయంతి ఉత్సవాలు ముగియ నున్నాయి. ఈ సంవ త్సరం జయంతి ఉత్స వాలకు దేవస్థానం వారు పాత గుట్టకు వెళ్లే దారి నుంచి వైకుంఠ ద్వారం వరకు విద్యుత్ దీపాల అలంకరణ చేపట్టారు. జయంతి ఉత్సవాలలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఈవో ఏ.భాస్కరరావు, డిఈఓ భాస్కర్ శర్మ, ఏఈఓ దూశెట్టి కృష్ణ, స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

# నరసింహుడు సన్నిధిలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణలో ఉండే ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుని మొక్కుకున్నానని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు. యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ క్షేత్రంలో సోమవారం రోజున గడ్డం ప్రసాద్ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు మిగతా 2లో



# నేనున్నాను..మీ పిల్లలను చదివిస్తా

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

మోత్కూర్ మేజర్‌న్యూస్:పేద ప్రజలే దేవులుగా భావిస్తు నిత్యం తన పరిదిలోని ఎదో ఒక చోట పేదలకు తన వంతుగా భరోసా కల్పిస్తున్న వ్యక్తి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి.వివరాలలోకి పోతే...యాదాద్రిభువనగిరి జిల్లాలోని ఒక ప్రైవేటు కార్యక్రమములో పాల్గోనేందుకు హైద్రాబాద్‌కు బయలు దెరి పోవుతున్న సమయంలో భువనగిరి పట్టణంలోని వివేరా హోటల్‌లో కొద్ది సేపు ఆగి తిరిగి ప్రయాణంలో భాగంగా అక్కడే జిల్లాలోని మోత్కూర్ మండలం పరిదిలోని ఆరేగూడెం గ్రామానికి చెందిన మమత అనే మహిళ తన ముగ్గురు పిల్లలతో దీనంగా ఉండడంను గమనించిన మంత్రి ఆమేను ఏమిటి తల్లి ఎంతో దీనంగా భాదలో ఉన్నావని అడుగగా, మంత్రి పలకరింపుతో ఆమేలోని దుఃఖను దిగమింగుతు తన భర్త హర్ట్ స్ట్రోక్‌తో చనిపోయినాడుంటు, తన పిల్లలను చదవించుకోవాలన్న ఆర్దిక స్తోమత లేక పోయినదంటు తెల్పినది.వెంటనే మంత్రి చల్లించి పోయి,తానే పిల్లల పోషణ మరియు చదువుకు అయ్యే ఖర్చు భరిస్తాను అని భరోసా కల్పించారు. మంత్రి సాయంనకు ఆమే మంత్రికి రెండు చేతులెత్తి దేవుడు చల్లగా చూడాలని అన్నది .ఈ కార్యక్రమములో తుంగతూర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, కాంగ్రేస్ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీనరసింహరెడ్డి,,పైల్ల సోమిరెడ్డి,మోత్కూర్ పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్,పన్నాల శ్రీనివాస్ రెడ్డి,మెంట నగేష్,గొలుసుల శ్రీను తదితరులు పాల్గోన్నారు.



### ఇబ్రహీంపట్నం ఘటనతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం

# కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌కి బ్రేక్

### జిల్లా కేంద్ర ఆసుపత్రికే పరిమితమైన ట్యూబెక్టమి

### డాక్టర్స్‌ని అపాయింట్ చేయకపోవడంలో బీఆర్ఎస్ విఫలం

### డిపిఎల్ క్యాంపు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని

### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని కోరుతున్న మహిళలు

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మహిళలకు సంబంధించిన ట్యూబేక్టమి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ గత ప్రభుత్వ హయాంలో ఇబ్రహీంపట్నంలో జరిగిన సంఘటనతో దేవరకొండ డివిజన్ తో పాటు నాంపల్లి, చింతపల్లి, మాల్, చండూర్, మునుగోడు ప్రాంతాలకు కేంద్రమైన మర్రిగూడ మండల కేంద్రంలో ప్రభుత్వాసుపత్రిలో నిర్వహించే కుటుంబ నియంత్రణ ఆపరేషన్ డిపిఎల్ క్యాంప్‌కు బ్రేక్ పడింది. తద్వారా జిల్లా కేంద్ర ఆసుపత్రికికే పరిమితమయ్యేలా చేసింది. నల్లగొండ జిల్లాతో పాటు దేవరకొండ డివిజన్ మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసిన డాక్టర్ జోయల్ గత సంవత్సరం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో డిపిఎల్ చేసిన ఆపరేషన్ వికటించి నలుగురు మహిళలు మృతి చెందడంతో అప్పటి హెల్త్ మినిస్టర్ హరీష్ రావు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు బ్యాన్ చేసి దానికి సంబంధించిన డాక్టర్ జోయెల్ ను సస్పెండ్ చేసినట్టు సమాచారం. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అనుభవజ్ఞులైన డాక్టర్లను జిల్లాలో ఆయా ప్రభుత్వ క్లస్టర్ ఆసుపత్రిలో నియమించకపోవడంతో దేవరకొండ, మర్రిగూడ కేంద్రాల్లో నిర్వహించే డిపిఎల్ క్యాంపుకు శుభం కార్డు పడింది. అప్పటినుండి మహిళలు ప్రభుత్వ ఆసుపత్రిలో డిపిఎల్ క్యాంపులు ఎందుకు నిర్వహించడం లేదన్న ప్రశ్నలకు అప్పటి ప్రభుత్వం సమాధానం చెప్పలేక దాటవేస్తూ వారిని దగా చేసినట్లు తెలుస్తోంది. మర్రిగూడ కు సాంక్షన్ చేసిన వంద పడకల ఆసుపత్రి సైతం మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చౌటుప్పల్ తరలించి తీవ్రమైన విమర్శల పాలైన విషయం తెలిసిందే. మర్రిగూడ చుట్టుపక్కల నాలుగు మండలాల మహిళలు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ జిల్లా ఆస్పత్రికి వెళుతున్న పరిస్థితి నెలకొంది. మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సర్జన్, అనస్థీషియా, జనరల్ ఫిజీషియన్, ఆపరేషన్ థియేటర్ అందుబాటులో ఉంది కాబట్టి ట్యూబెక్టమి, డిపిఎల్ క్యాంపులు నిర్వహించేలా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చర్యలు తీసుకోవాలని ఇక్కడ చుట్టుపక్కల మండలాల ప్రాంతవాసులు కోరుతున్నారు.

### నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల

# ఎమ్మెల్సీ ఉప ఎన్నిక బూత్ కమిటీ సమావేశం

హాలియా, మేజర్‌న్యూస్ : సోమవారం హాలియా పట్టణం, లక్ష్మినర్సింహా గార్డెన్‌లో నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో ముఖ్య అతితిగా పాల్గొన్న మాజీ మంత్రులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు,మాజీ కార్పొరేషన్ చైర్మన్లు రాంచందర్ నాయక్, మేరెడ్డి రాజీవ్ సాగర్, రాష్ట్ర నాయకులు కడారి అంజయ్య యాదవ్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుమతి పురుషోత్తం, పాక్స్ చైర్మన్ రామారావు, ఎంపీపీ సలహాదారులు సుందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, తాటి సత్యపాల్, రవినాయక్, పట్టణ అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి,కౌన్సిలర్లు నల్గొండ సుధాకర్, వర్ర వెంకట్ రెడ్డి, రమేష్ జీ, నాయకులు గౌని విష్ణు వర్ధన్ రావు, కామెర్ల జానయ్య,షేక్ అబ్బాస్, అనుముల శ్రీనివాస్ రెడ్డి, రమణ రాజు, నడ్డి లింగయ్య, నియోజకవర్గం ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



సూర్య



# ఇద్దరు వ్యక్తుల ఆత్మహత్య


నితిన్‌గౌడ్ (ఫైల్‌ఫోటో)

కనగల్, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రమైన కనగల్ గ్రామానికి చెందిన నర్సింగు నితిన్ గౌడ్ (18)ఆదివారం తన ఇంటిలోని ఫ్యాను కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినాడు. ఇందుకు సంబందించి ఎస్ఐ రామకృష్ణ తెలిపిన వివరాలీలా ఉన్నాయి.నితిన్‌గౌడ్ ఇంటర్మీడీయట్ పూర్తిచేసుకుని ఎంసెట్ రాయగా మంచి ర్యాంకు రాలేద ని తీవ్ర మనస్థాపానికి గురై ఆదివారం రాత్రి ఉరివేసుకుని మృతి చెందినట్లు వివరించారు. తల్లిందండ్రులు సత్తయ్య,కృష్ణవేణిల పీర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు పేర్కోన్నారు.ఇదిలా ఉంటే జీ యడవల్లి గ్రామ పంచాయితీ లింగాల గూడేంకు గ్రామానికి చెందిన మెందు రాంచంద్రారె డ్డి(85)అనారోగ్యంతో కొంత కాలంగా బాదపడుతూ జీవితంపై విరక్తి చెంది సోమవారం ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగాడు.కుటుంబ సభ్యులు గమనించి చికిత్స కోసం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డారక్టర్లు తెలిపారు.రాంచంద్రారెడ్డి కుమారుడు నర్సిరెడ్డి పీర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృత దేహంను కుటుంబ సభ్యులకు అందజేసారు.

# పెద్దమ్మ తల్లి ఆశీస్సులను అందుకున్న యెల్లంల సంజీవరెడ్డి



భువనగిరి(మూటకొండూరు) మేజర్‌న్యూస్ఃమండల పరిదిలోని దిలవార్పూర్ గ్రామములోని మహిమ గల పెద్దమ్మ తల్లి దేవాలయంలో మూటకొండూరు మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి పెద్దమ్మ తల్లి దీవెనలను అందుకున్నారు. ఈ సందర్భంగా మాటలాడుతు ఈ వానకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు మంచి పంటలు పండాలని,రాష్ట్రంలోని కాంగ్రేస్ ప్రభుత్వాన్ని దివించాలని కోరినట్టు తెల్పారు. వీరి వెంట కాంగ్రేస్ నాయకులు పాల్గోన్నారు.

# ఆక్రమణకు గురైన చెరవు భూమిని తిరిగి ఇవ్వాలని మత్స్య కారుల డిమాండ్



నడిగూడేం, మేజర్‌న్యూస్ : ఆక్రమణకు గురైన చెరవు భూమిని తిరిగి ఇవ్వాలని నడిగూడేం మండలం వల్లాపురంకు చెందిన మత్స్య కారులు డిమాండ్ చేసారు. చెరవు కబ్జాదారుల నుండి కాపాడాలని పూర్తి సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని మత్స్య కారులు దరకాస్తు చేసుకోగా సోమవారం సర్వే చేసేందుకు అధికారులు రాగా ఆక్రమణదారులు సరెవ చేయకుండా అధికారులను అడ్డుకున్నారని మత్స్య కారులు ఆరోపించారు.చెరవు పై ఆధార పడి బతుకుతున్న తమకు ఉపాధి లేకుండా పోతుందని అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నడిగూడేం,మేజర్‌న్యూస్:మండల కేంద్రం లోని కొల్లు కోటయ్య మెమోరియల్ స్కూల్ 2005-2006 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు మండలం లోని శ్రీ రంగాపురం లో సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్బంగా రెండు దశాబ్దాల అనంతరం కలుసుకున్న బాల్య స్నేహితులు చదవుక్ను రోజుల్లోని విషయాలను గుర్తు చేసుకొని ఆనందోత్సవాలు వ్యక్తం చేసారు.తమకు విద్యా బుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పురుషోత్తం రెడ్డి,చిరంజీవి,నాగ ప్రసాద్ రామ కృష్ణా,నేతాజీ వెంకటేశ్వర్లు శ్వేత,భవాని ఉన్నారు.

## యమపురిగా మారిన ముకుందాపురం అనే శీర్శికన ప్రచురిత మైన వార్తకు

# అధికారుల స్పందన

## ముకుందాపురం, మునగాల వద్ద యాక్సిడెంట్ ప్రోన్‌ల గుర్తింపు

## ప్రమాదాల నివారణకు మంత్రి చర్యలు

మునగాల,మేజర్‌న్యూస్:మండలం లోని ముకుందాపురం మునగాల,ఆకుపాముల గ్రామాలు జాతీయ రహదారిపై ఉండటం తో నిత్యం ప్రమాదాలు జరిగి వందలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని ప్రధానంగా వరుస ప్రమాదాలతో ముకుందాపురం యమ పురిగా మారిందని ప్రమాదాలు జరిగే ఈ మూడు గ్రామాల్లో యాక్సిడెంట్‌ల నివారణ కు వాహనాల వేగాన్ని అదుపు చేసేందుకు ప్రత్యేక చెక్ పోస్టు డ్రైవర్ల ను అప్రమత్తం చేసే ప్రత్యేక చెక్ పోస్టు పెట్టాలని మేజర్ న్యూస్ కథనం ప్రచురించింది.కాగా స్పందిన జిఎమ్ఆర్ అధికారులు పోలీసు యంత్రాంగం,ప్రభుత్వ అధికారుల మంత్రి సమక్షం తో సమీక్ష జరిపి మునగాల మండలం యాక్సిడెంట్ స్పాట్ లను గుర్తించి నివారణ చర్యలకు కార్యచరణ వెల్లడించారు.త్వరలో ఈ గ్రామాల్లో ప్రభుత్వం ప్రమాదాల నివారణ కు చర్యలు చేపడుతుందని అధికారులు వెల్లడించారు.

# నరసింహుడు సన్నిధిలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్

(మొదటిపేజీ తరువాయి)

పాల్గొన్న అనంతరం సువర్ణపుష్పార్చర్లలో కూడా పాల్గొన్నారు. అనంతరం మీడి యాతో మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండా లని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల ప్రకారం అన్ని పేద ప్రజలకి అందేలా దేవున్ని ప్రార్థించానన్నారు. గత ప్రభుత్వం ఈ రాష్ట్రానికి ఏం నిధులు లేకుండా ప్రస్తుత ప్రభుత్వానికి ఇచ్చిందన్నారు. అలాగే కాసేపు పునర్ నిర్మించిన కృష్ణశిల ఆలయాన్ని తిరుగుతూ పరిశీలించారు. వీరి వెంట జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పాడి పరిశ్రమ చైర్మన్, రాములు యాదవ్, కాంగ్రెస్ నాయకుడు, రఘుపతి రెడ్డి, అనిల్ కుమార్, వెంకటేష్, అరుణ్ ఉన్నారు.

# గడ్డు పరిస్థితి

తిప్పర్తి, మేజర్‌న్యూస్ ః దేశ ఆర్థిక వ్యవస్థ మరింత గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటున్నది. కార్పొరేట్లకు ఉద్దీపన వంటి ప్యాకేజీలు ప్రకటించినా ఇప్పట్లో ఎగబాకే సూచనలు కనిపించడం లేదు. రెండురోజులక్రితం వెల్లడైన అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) నివేదికలో భారత్ ఆర్థిక వ్యవస్థ తాము ఊహించిన దానికంటే ఎక్కువగా మందగించిందని తేల్చింది. తాజాగా భారతీయ రిజర్వు బ్యాంక్(ఆర్‌బీఐ) గవర్నర్ శక్తికాంతదాస్ కూడా ఆర్థిక సంక్షోభం ఇంతగా దిగజారుతుందని తాను అనుకోలేదని అన్నారు. అంటే సంక్షోభ తీవ్రత ఎంత ఆందోళనగా ఉందన్నది తెలుస్తోంది. ఇక ఈ పరిస్థితిని చక్కదిద్దడం తనవల్ల కాదన్న అభిప్రాయానికి దాస్ వచ్చేశారు. వాస్తవానికి వృాఎద్ధిరేటు ఐదు శాతానికి పడిపోవడం ఆశ్చర్యంగా ఉందని శక్తికాంతదాస్ నోటివెంట అలాంటి మాటలు రావడాన్ని బీజేపీ పెద్దలు ఊహించి ఉండరు. ఎందుకంటే ఏరికోరి శక్తికాంతదాస్‌ను ఆర్‌బీఐ గవర్నర్‌గా ప్రధాని మోడీ తెచ్చిపెట్టుకున్నారు. ఇప్పుడు ఆయన కూడా చేతులెత్తేయడం గమనార్హం. సంక్షోభాన్ని గట్టెక్కిస్తారని ఆశించిన బీజేపీ నేతలకు ఆర్‌బీఐ గవర్నర్ వ్యాఖ్యలు రుచించకపోయి ఉండొచ్చు. ఎంతోకొంత పడిపోతుందని అంచనా వేశాం తప్ప ఇంత తక్కువగా ఉంటుందని అనుకోలేదని వృాఎద్ధిరేటును చూసి ఆయన ఆశ్చర్యపోవడంలో వింతేమీ లేదు. కేంద్రంలోని కార్పొరేట్ వింగ్‌లో ఆర్థిక సెక్రటరీగా గుర్తింపు తెచ్చుకున్న శక్తికాంతదాస్‌కు ఆర్థిక పరిస్థితి గురించి ముందుగానే అంచనా లేదనుకోవడం అమాయకత్వమే అవుతుంది. ఆయన మోడీకి నమ్మినబంటు. ప్రస్తుత పరిస్థితుల్లో మందగమనాన్ని అంచనా వేసి చెప్పడం కష్టమేనని చెప్పిన గవర్నర్.. రెండో త్రైమాసికంలో వృాఎద్ధి మరింత కుంగిపోయే అవకాశం ఉందని చెప్పకనే చెప్పారు. అయితే, ఉద్దీపన చర్యలతో దేశ ఆర్థిక వ్యవస్థ తిరిగి వేగంగా వుంజుకుంటుందన్న ఆశ ఆయనకు ఏ కోశానా లేదు. పొమ్మనలేక పొగపెట్టినట్టుగా రఘురామ్‌రాజన్‌ను, ఉర్జిత్‌పటేల్‌ను తప్పుకునేలా చేసిన మోడీ సర్కార్ శక్తికాంతదాస్‌ను అలా సాగనంపుతారని అనుకోలేం.

కార్పొరేట్ అనుకూల నిర్ణయాలే ప్రస్తుత ఈ పరిస్థితికి కారణం. నోట్లరద్దు, జీఎస్టీలు ఆర్థికరంగాన్ని మరింత ఆందోళనలోకి నెట్టేసాయి. ఈ విధానాలు చిన్న వ్యాపారులు, అసంఘటిత రంగాలను కుప్పకూల్చాయి.. కనీస వేతన చట్టం అమలుగాక పోవడం, ఉపాధి తగ్గడం, ఉద్యోగాలు పోవడం జరుగుతున్నాయి. కార్పొరేట్లకు, పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్ల రుణాలివ్వడం వల్ల బ్యాంకులు దివాళా తీశాయి. ఎల్ఐసీ, బీఎస్ఎన్ఎల్, ఎయిర్ ఇండియాలను అమ్మకానికి పెట్టింది. అందులో భాగంగానే భారత్ పెట్రోలియం సంస్థను అమ్మేయడానికి రేటు కూడా ఖరారు చేసింది. ఆఖరుకు రక్షణ సంస్థలనూ ప్రయివేటీకరించేందుకు సిద్ధమైంది. బొగ్గులోనూ విదేశీ పెట్టుబడులకు ఆహ్వానం పలికింది. ప్రస్తుత సంక్షోభానికీ, ప్రజల మధ్య అసమానతలు పెరగడానికీ ప్రధాన కారణం ప్రభుత్వరంగాన్ని విస్మరించి ప్రయివేటు పెట్టుబడులకు అనుమతించడమేనన్నది అనుభవం చెవుతున్న సత్యం.

వృాఎద్ధి రేటు ఐదుశాతంగా పడిపోయిందని కేంద్రప్రభుత్వం గతనెలలోనే ప్రకటించింది. అయితే, మందగమన పరిస్థితులు పోయి ఆర్థిక వ్యవస్థ ఎప్పుడు కోలుకుంటుందన్న దానికి శక్తికాంతదాస్ వద్ద స్పష్టమైన సమాధానం లేదు. సర్కారు సరైన చర్యలు తీసుకుంటే పరిస్థితులు చక్కబడొచ్చంటున్న ఆర్‌బీఐ గవర్నర్ ఇప్పుడు తీసుకుంటున్న నిర్ణయాలు మంచివేనని చెప్పేందుకు వెనుకాడుతున్నారు. రిజర్వు బ్యాంకు నుంచి అందుకున్న లక్షన్నరకోట్లకు పైగా సొమ్ములో బ్యాంకులకు రూ.70వేలకోట్లను కేంద్రం కేటాయించింది. నిరర్థక ఆస్తుల ఊబిలోకి జారిపోయిన బ్యాంకులను బయటకు లాగే పేరిట విడతలవారీగా వేలకోట్లు కుమ్మరిస్తున్నది. బ్యాంకుల వద్ద డబ్బు లేకపోవడానికి కారణం పారిశ్రామికవేత్తల్లో కొందరు తీసుకున్న డబ్బును చెల్లించకుండా ఎగ్గొట్టడమే. బ్యాంకులను మోసగించిన వారిపై ఎలాంటి చర్యలూ లేవు. వారి నుంచి వసూళ్లు చేస్తున్నదీ లేదు. మందగమనానికి ప్రజల్లో కొనుగోలుశక్తి లేకపోవడమే ప్రధాన కారణం. విదేశీపెట్టుబడుల కోసం ద్వారాలు తెరవడం, పారిశ్రామికవేత్తలకు ఉద్దీపనలు, రాయితీలు, వడ్డీరేట్లు తగ్గించడం వంటి నిర్ణయాలు తీసుకున్నా ఇవేమీ దిగజారుతున్న ఆర్థిక వ్యవస్థను ఆదుకోలేవన్నది ఆర్థికనివుణుల విశ్లేషణ.

యాజమాన్యాలను ఆదుకునేందుకు కేంద్రం పెద్దలు హడావుడి పడ్డారే గాని, ఉద్యోగాలు కోల్పోయిన వారికి, నిరుద్యోగులకు సహాయంగా చిటికెన వేలు కదల్చలేదు. ఈ ఉద్దీపన కుబేరులకు తప్ప సామాన్యులకు ఒరగబెట్టిందేమీ లేదు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మోడీ ప్రభుత్వం వ్యవహరించిన విధానాల వల్లనే అసమానతలు పెరిగాయన్నది వాస్తవం. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కేందుకు, ప్రభుత్వ పెట్టుబడులను ప్రోత్సహించడమే పరిష్కారమార్గమని అమర్త్యసేన్, ప్రభాత్‌పట్నాయక్ లాంటి ఆర్థిక వేత్తలతో పాటు వామపక్షాలూ చెబుతున్నాయి. పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న మోడీ ప్రభుత్వం మేధావుల విజ్ఞప్తులను చెవికెక్కించుకుంటున్నదెక్కడీ.

# మహా మంచిమాట

కులం అడ్డుగోడలు - మతం నిలువు గోడలు మనిషి జీవితాన్ని ఛిద్రం చేస్తున్న సమాజం మనది. తమ కులానికి చెందని వారిని, తమ మతం కానివారిని ప్రేమించినందుకు, పెండ్లాడినందుకు సొంత బిడ్డల్ని సైతం నిర్థాక్షిణ్యంగా నరికి చంపుతున్న దుస్థితి. ఈ నేపథ్యంలో బుధవారంనాడు సర్వోన్నత న్యాయస్థానం కుల, మతాంతర వివాహాలపై వెలువరించిన అభిప్రాయం అక్షరాలా అనుసరణీయం. ”కులాంతర, మతాంతర వివాహాలకు వ్యతిరేకం కాదు. అలాంటి వివాహాలవల్ల ’సమాజవాదం’ బలపడుతుంది. హిందూ-ముస్లిమ్ వివాహాలు కూడా ఆమోదయోగ్యమే. చట్టప్రకారం ఒకరినొకరు పెండ్లాడితే సమస్య ఏముంటుంది. కులాల అంతరాలు కూడా తొలగిపోతే మంచిదే. ఉన్నత కులాలు, నిమ్న కులాలుగా చెప్పుకుంటున్నవాళ్లు పెండ్లిండ్లు చేసుకుంటే మరింత మేలు” అని జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ ఎం.ఆర్.షాలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన హిందూ యువతిని ముస్లిం యువకుడు హిందూ మతంలోకి మారి పెండ్లి చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆమె తండ్రి హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు ఆ ఇద్దరూ కలిసి జీవించవచ్చునని తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ అమ్మాయి తండ్రి సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఈ కేసును విచారించేందుకు ధర్మాసనం అంగీకరించలేదు. ఈ కేసు విచారణ జరపబోమని స్పష్టం చేస్తూ ”ఆమె ప్రయోజనాలు కాపాడాలని తాము కోరుకుంటున్నామని, ఆ యువతిని బాగా చూసుకోవాలని, నమ్మకమైన భర్తగానేకాక గొప్ప ప్రేమికునిగా మసలుకోవాలని” కోర్టు అతనికి సూచించింది. భారత రాజ్యాంగం, చట్టం ఏనాడూ కుల, మత వివక్షలను అంగీకరించలేదు.

# ఉపాధి హామీ పనుల పరిశీలన

## పిడి మధుసూధన రాజు





నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సూర్యాపేట జిల్లా పిడి మధుసూదన రాజు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు సమయపాలన పాటించాలన్నారు. అనంతరం నర్సరీలో గల మొక్కలను పరిశీలించి చూశారు. మొక్కలను జాగ్రత్తగా పెంచాలని వర్షాకాలం సమీపిస్తున్నందున జరగబోయే 10వ తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటేందుకు తగిన ఏర్పాట్లను చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత, ఏపిఓ శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శి శర్మ, ఈసీ లక్ష్మయ్య, టెక్నికల్ అసిస్టెంట్ స్వరూప, ఫీల్డ్ అసిస్టెంట్ లింగయ్య,శంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ హయాంలో దేశ సర్వతోముఖాభివృద్ధి

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డికి తొలి ప్రాధాన్యత ఓటు

## మాజీ మంత్రి ఈటల రాజేందర్





కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ సర్వతోముఖాభివృద్ధి సాధ్యమైందని మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మాణ రంగంలో దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిపారన్నారు. 12 కోట్ల మందికి సొంతింటి కల నేరవేర్చామన్నారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో స్కాములు, బాంబుల మోతలు తప్పఏం లేవన్నారు. 10 ఏళ్ల బీజేపీ పాలనలో ప్రగతితో పాటు దేశంలో ఎక్కడా ఉగ్రవాద దాడులు జరగకుండా కట్టుదిట్టమైన శాంతి భద్రతలు కల్పించామన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో గద్దె నెక్కిందన్నారు. ఉచిత బస్సు పథకం తప్ప ఇతర హామీలు నెరవేర్చలేదన్నారు. బస్తాకు రూ500 బోనస్ గురించి ప్రశ్నించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి తొలి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఎస్ సైదిరెడ్డి, బొబ్బా భాగ్యరెడ్డి, కనగాల నారాయణ, నాయకులు పాల్గొన్నారు.

# బలమైన సంకల్పమే విజయానికి పునాది

## జీఎస్టీ సీటీఓ నాగేందర్



కోదాడ, మేజర్ న్యూస్ : బలమైన సంకల్పమే విజయానికి పునాది అని జీఎస్టీ సీటీఓ నాగేందర్ అన్నారు. ఆస్క ఆధ్వర్యంలో పాలిసెట్ కోచింగ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పోటీ పరీక్షల్లో ఎలా విజయం సాధించాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కె నాగేందర్, రవీందర్‌లను సన్మానించారు. ఆస్క అధ్యక్షురాలు బల్గూరి స్నేహ దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్ రావు, శౌరి, చెరుకుపల్లి కిరణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డి





కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : గుడిబండలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. పలువురు కూలీలను సమస్యలడిగి తెలుసుకున్నారు. 100 రోజుల పనితో పాటు కూలీకి తగిన పైకం వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఆయా సమస్యలను ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తమ్ దృష్టికి తీసుకెళ్లి కూలీలకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

# లింగమంతుల కళ్యాణమహోత్సవంలో పాల్గోన్న ఎలిమినేటి సందీప్ రెడ్డి



గుండాల, మేజర్ న్యూస్ : మండల పరిదిలోని వస్తాకొం డూరు గ్రామములోని లింగ మాంతుల కళ్యాణంలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి పాల్గోని పూజలు నిర్వహించి,స్వామి వారి ఆశీస్సులను అందుకున్నారు. ఈ కార్యక్రమములో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, స్థానిక వైస్ ఎంపిపి మహేందర్‌రెడ్డి,మాజీ జెడ్పిటిసి రామకృష్ణారెడ్డి,మల్లేష్ తదితరులు పాల్గోన్నారు.

# దశదిన ఖర్మలో పాల్గోన్న పలువురు ప్రముఖులు



భువనగిరి, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మామ ఇటివల మరణించడంతో ,వారి దశదిన ఖర్మకు సోమవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి పాల్గోని శ్రద్దాంజలి ఘటించారు. ఈ కార్యక్రమములో భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,టిసిసి డెలిగెట్స్ తంగళ్లపల్లి రవికుమార్,ఎంపిటిసి పాశం శివానంధ్,మాజీ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి,చిక్కుల వెంకటేశ్ తదితరులు పాల్గోన్నారు.

**తుర్కపల్లి ః** ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మామ సుబ్బారి సత్తయ్య



దశదిన ఖర్మలో తుర్కపల్లి మండల కాంగ్రేస్ వర్కింగ్ ప్రసిడెంట్ ఎరుకల వెంకటేష్ పాల్గోన్ని ఘనంగా నివాళ్ళులు అర్పించారు.వీరితో పాటు కాంగ్రేస్ మండల నాయకులు జిట్ట కిషన్ యాదవ్,ధ్యానబోయిన మల్లేశం, జేరిపోతుల చంద్రయ్య, రోడారి పరమేష్,జోగిని సిద్దు తదితరులు పాల్గోన్నారు.

# ధాన్యం కొనుగొళ్ళును వెంటనే చేపట్టాలి

## - ఎలిమినేటి సందీప్‌రెడ్డి



గుండాల మేజర్‌న్యూస్ఃమండల పరిదిలోని వస్తాకొండూరు గ్రామములో పిఎసిఎస్ ప్యాడి సెంటర్‌ను జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి సందర్శించి అక్కడి రైతులను పలకరించి ఎదుర్కోంటున్న సమస్యలను తెలుసుకుని, మాటలాడుతు కాంగ్రేస్ ప్రభుత్వంలో రైతులకు అన్ని రకాలుగా నష్టపోతున్నారని అన్నారు. ఆరుగాలం కష్టంచేసి పండించిన వరి ధాన్యంను నేటికి కొనుగొళ్ళు చేయక పోవడంతో ఇటివల కురిసిన వర్షాలకు తడిసి రౌతు నష్టపోవల్సివస్తుందని అన్నారు. ఇకనైన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వరి ధాన్యంను కొనుగొళ్ళను చెపట్టాలని కోరారు. ఈ కార్యక్రమములో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, రైతులు పాల్గోన్నారు.

# శివాలయంలో ఉత్సవ సేవ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాత గుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన. సోమవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 56,27,107.

# చేనేతల సమస్యలు పరిష్కరించాలి

## తహసిల్దార్ ద్వారా ప్రభుత్వానికి వినతి చేసిన కార్మికులు



చండూరు, మేజర్‌న్యూస్ : చేనేతల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలువురు చేనేత కార్మికులు పెద్ద ఎత్తున చేనేత పరిరక్షణ సేవా సమితి (సిపిఎస్)అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, కార్యవర్గ సభ్యులు, పద్మశాలి కుల పెద్దల ఆధ్వర్యంలో సోమవారం చండూరు తహసిల్దార్‌ను కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ చేనేత త్రిఫ్ట్ ఫండ్, చేనేత మిత్రతో పాటు ఇతర అన్ని పథకాలను కొనసాగించాలని, అదనంగా పథకాలను అమలు చేయాలని కోరారు. అలాగే పని భరోసా కలిపించాలన్నారు. త్రిఫ్ట్ ఫండ్‌కు సంబంధించి అవసరమైతే కాలపరిమితి మేరకు ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించి తక్షణమే డబ్బులు విడుదల చేయాలని కోరారు. పని భరోసా కల్పించేందుకు ప్రింటెడ్ చీరలను అరికట్టడంతో పాటు చేనేత సంఘాలను బలోపేతం చేసి చేనేత చీరలను కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. 60 ఏళ్లు దాటిన వారికి కార్పొరేషన్ ద్వారా 5 లక్షల జీవిత బీమా తక్షణమే వచ్చేలా చూడాలన్నారు. బ్యాంకు రుణాలు మాఫీ చేయాలని, క్యాష్ లెస్ హెల్త్ కార్డులు ఇవ్వాలని, పిల్లల ఉన్నత చదువులకు ఆర్థిక సాయం అందించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుర్రం బిక్షమయ్య, గౌరవ అధ్యక్షుడు పులిపాటి ప్రసన్న, ట్రస్ట్ చైర్మన్ కోమటి వీరేశం, రావిరాల శ్రీను, చేనేత పరిరక్షణ సేవా సమితి కార్యవర్గం, కార్మికులు శ్రీనివాసులు, రాపోలు వెంకటేశం, ఎలె శ్రీను, సంగెపు శ్రీను, చెరుపల్లి కృష్ణ, రాపోలు జగదీశ్వర్, చెరుపల్లి వెంకటేశం, రావిరాల సన్నీ, రాఘవేంద్ర, చెరుపల్లి శ్రీను, బొల్ల వెంకటేశం, గానుగు వెంకటేశం, చెరుపల్లి రాజు, కర్నాటి నగేష్, గజం రాజు, రావిరాల వెంకటేశం, కోడి కృష్ణ, రాపోలు ప్రభాకర్, సుమన్, ముషం రాములు, ముషం యాదగిరి, జానకిరాములు, మార్కండేయ, బిక్షమయ్య, వెంకటేశం పాల్గొన్నారు.

# దశదినకర్మలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి







యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత తండ్రి సుబ్బురు సత్తయ్య సోమవారం దశదిన కర్మ వేడుకలో పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించిన మంత్రి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, వేముల వీరేశం, లక్ష్మారెడ్డి, మందుల సామేల్, మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు, డిసిసి అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కృషి చేద్దాం

## – పిట్టల బాలరాజు

భువనగిరి, మేజర్‌న్యూస్ : పట్టబద్రుల ఎన్నికల సందర్భంగా భువనగిరి పట్టణంలో నిర్వహించిన భువనగిరి నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమములో ముఖ్య అతిధిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి



పాల్గొని మాటలాడుతు వరంగల్, ఖమ్మ, నల్లగొండ ఉమ్మడి జిల్లా కాంగ్రేస్ అభ్యర్ధి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కృషి చేస్తు, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకోవలసిన అవసరం ఎంతైన ఉన్నదని అన్నారు. అందుకు సంబందించిన కరపత్రంను విడుదల చేసారు. అదేవిదంగా రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజు మాటలాడుతు తీన్మార్ మల్లన్నను గెలిపించుకోవలన అవసరం ఎంతైన ఉన్నదని తెల్పరు. అందుకు సేవాదళ్ ఆద్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రచారంను నిర్వస్తున్నట్టు తెల్పారు. తీన్మార్ మల్లన్న ప్రాధాన్యత 1 నెంబర్ వేసి గెలిపించుకుందాం. ఈ కార్యక్రమములో రాష్ట్ర కాంగ్రేస్ నాయకులు ప్రమోద్ కుమార్, భువనగిరి పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు కూర వెంకటేష్, మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్, జిల్లా సేవాదల్ అధ్యక్షులు సామర్ల రవీందర్, జనరల్ సెక్రటరీ ఎండి వాజిద్, రవీందర్ రెడ్డి, డాకూర్ ప్రకాశ్, మహిళ అధ్యక్షురాలు కాలియా నాగరాజ్ స్వాతి తదితరులు పాల్గోన్నారు.

# వడ్లకొండ రంజిత్ కుటుంబాన్ని పరామర్శించిన బూడిద బిక్షమయ్య గౌడ్



గుండాల, మేజర్‌న్యూస్ : మండల పరిదిలోని మరిపడిగ గ్రామానికి చెందిన వడ్లకొండ రంజిత్ మరణించడంతో వారి కుటుంబాన్ని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పరామర్శించి,వారికి మనోధైర్యంను కల్పించారు. వీరి వెంట పలువురు నాయకులు పాల్గోన్నారు.

# మండల కేంద్రంలో మందుబాబుల హల్చల్

## ప్రభుత్వాసుపత్రికి వెళ్లే రహదారి

## సిట్టింగులకు కేంద్రంగా మారిన వైనం

## పోలీసుల నిఘా లేకపోవడంతో

## అల్లరి మూకల హల్ చల్

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలో తాగుబోతులు హల్చల్ సృష్టిస్తున్నారు. మధ్యాహ్నం నుండే బహిరంగ ప్రదేశాల్లో విచ్చలవిడిగా మందు తాగుతూ వాహనాలు నడుపుతూ నానా బీభత్సం సృష్టిస్తున్నారు. మండల కేంద్రంలో ప్రభు త్వాసుపత్రికి వెళ్లే రహదారిలో సాయంత్రం ఏడు గంటలు దాటితే చాలు ఆ ప్రదేశమంతా మందు బాబులకు అడ్డాగా మారిపోతుంది అనడంలో సందేహం లేదని తెలుస్తోంది. తాగిన మత్తులో అల్లరి మూకలు బాటిల్స్ రోడ్డుపై పగల గొడుతూ నానా బీభత్సం సృష్టిస్తున్నారు. అత్యవసర పరిస్థితిలో పేద ప్రజలు ప్రభుత్వాసుపత్రికి ఆ రోడ్డు మార్గాన వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్న పరిస్థితి నెలకొంది. సాయంత్రం సమయంలో మహిళలు ఆ రోడ్డుపై నడుచుకుంటూ హాస్పిటల్ కాలనీకి వెళ్లలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. పోలీసుల నిఘా లేకపోవడంతో మందుబాబులు బహిరంగ ప్రదేశాలను సిట్టింగ్ కేంద్రాలుగా మార్చుకుంటున్నారని కాలనీవాసులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా పోలీసులు బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కోదాడ, మేజర్‌న్యూస్ : నడిగూడెం కొల్లు కోటయ్య మెమోరియల్ స్కూల్ 2005.06 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు శ్రీరంగాపురంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అప్పటి గురువులను సత్కరించారు. పూర్వ విద్యార్థులు పురుషోత్తం రెడ్డి, చిరంజీవి, నాగ ప్రసాద్, రామకృష్ణ, నవీన్, నాగరాజు, నేతాజీ, వెంకటేశ్వర్లు, శ్వేత, భవాని పాల్గొన్నారు.



# ఆధ్యాత్మికం శరీరం లోపలే కలదు

## నీవు ఎవరో నీకు తెలిపేది భగవద్గీత
## త్రైత సిద్ధాంతం ద్వారానే ఆత్మజ్ఞానం
## హుజూర్‌నగర్ పట్టణంలో జకాత్ (దేవుడి సేవ)







హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ : ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక కోదాడ శాఖ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ పట్టణంలో జకాత్ (దేవుడి సేవ) నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక కోదాడ శాఖ సభ్యులు మాట్లాడారు. ఆధ్యాత్మికం శరీరం లోపల మాత్రమే ఉందన్నారు. శరీరం బయట కనిపించేదంతా ప్రకృతి అన్నారు. శరీరం లోపల ఉన్న ఆత్మను అధ్యయనం (తెలుసుకోవడమే) ఆధ్యాత్మికం అన్నారు. నీవు ఎవరో నీకు తెలియాలంటే శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత, బైబిల్, ఖుర్‌ఆన్ తదితర శతాధిక గ్రంథాలు చదవాలన్నారు. కుల, మత బేధాలు లేకుండా ప్రతి మానవుడు త్రైత సిద్ధాంత గ్రంథాలు తప్పకుండా చదవాలని కోరారు. కర్మానుసారం శరీరంలో చిక్కుకున్న నువ్వు, ఆత్మ జ్ఞానం తెలియకపోవడం వలన శరీరం అంతా నాదే అని తప్పుగా భ్రమిస్తున్నాము. శరీరానికి నువ్వు యజమాని అయితే వచ్చిన వ్యాధులను నీవు వెళ్లిపోమని చెప్పగానే వెళ్లిపోవాలి, నీకు ఏదైనా రోగం వచ్చి కాలు లేదా చెయ్యి పనిచేయకుండా పోయినప్పుడు నీవు ఎందుకు కదిలించలేకపోతున్నావో ఆలోచించాలి. శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు తెలిపిన జ్ఞానబోధ ప్రకారం నువ్వు కర్మను అనుభవించడానికే శరీరం ఏర్పడినది తప్పితే, నువ్వు శరీరానికి యజమానివి కావు. శరీరం ద్వారా నువ్వు ప్రతి క్షణం కర్మను అనుభవిస్తున్నావు. కష్ట, సుఖాలను కలిపి కర్మ అంటారు. సుకర్మ వలన సుఖ సంతోషాలు, దుష్కర్మ వలన కష్ట, నష్టాలు అనుభవించాల్సి వస్తుంది. శరీరంలో నువ్వు ఎక్కడ ఉన్నావో తెలుసుకొని, నీ శరీరాన్ని నడిపించేవాడు నీకు సహచరుడిగా నీకు అత్యంత సమీపంలో ఉన్న ఆత్మ (దేవుడి)ని గుర్తించకుండా నీవు ముక్తి (మోక్షం) పొందలేవు. త్రైత సిద్ధాంత గ్రంథాల ద్వారానే ఆత్మ జ్ఞానం తెలుసుకునే వీలుంది. కుల, మతాలతో సంబంధం లేకుండా దేవుడిపై శ్రద్ధ ఉన్న ప్రతిఒక్కరూ ఆత్మజ్ఞానం తెలుసుకొని ధర్మాచరణ చేసి కర్మలు లేకుండా చేసుకున్నప్పుడు మోక్షం పొందవచ్చు. శరీరం లోపల ఉన్న ఆత్మ (దేవుడి)ని తెలుసుకున్నప్పుడు నువ్వు ఆత్మలో కలిసిపోయి తద్వారా పరమాత్మలోకి ఐక్యం అయిపోతావు. శరీరం లోపలే దేవుడు ఉన్నప్పుడు, శరీరం లోపలనే దేవుడిని తెలుసుకోవాల్సి ఉండగా, కుల, మతాలకు పని లేదన్నారు. కుల, మతాలు మానవులు నిర్మించుకున్నవేనని, వాటితో దేవుడిని చేరలేమన్నారు.

**మూడు ఆత్మల వివరము తెలిపేది త్రైత సిద్ధాంతం**

శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు త్రైత సిద్ధాంతం ఆధారంగా భగవద్గీత, బైబిల్, ఖుర్‌ఆన్ గ్రంథాలకు బాష్యం రచించారు. బ్రహ్మ విద్యను తెలిపే నిమిత్తం త్రైత సిద్ధాంతం ఆధారంగా 100కు పైగా గ్రంథాలు రచించారు. దేవదేవుడి సంకల్ప ఫలితమే సృష్టి. పరమాత్మ తనలో నుంచి కొంత భాగాన్ని తీసి స్త్రీతత్వంతో కూడిన ప్రకృతిని నిర్మించాడు. తాను మూడు భాగాలుగా అంటే పరమాత్మ, మధ్యాత్మ, జీవాత్మగా విభజించబడ్డాడు. సూదిమొన మోపే సందు లేకుండా అంతటా పరమాత్మ వ్యాపించి సృష్టి మొత్తానికి మూలాధారంగా నిలిచి ఉన్నాడు. శరీరం లోపల మొత్తం ఆత్మ వ్యాపించి కర్మానుసారం శరీర రథాన్ని మధ్యాత్మ నడుపుతుంది. శరీరం ద్వారా కర్మను అనుభవిస్తున్న జీవాత్మ తల మధ్య భాగంలో గుణచక్రంలో రవ్వంత పరిమాణంలో ఉన్నాడు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ, ప్రకృతి ఈ నాలుగు అంశాల గురించి తెలుసుకోకుండా ఏ జ్ఞానం తెలుసుకున్నా అది సంపూర్ణమైన జ్ఞానం కాదు. శాస్త్రబద్ధమైన జ్ఞానం తెలుసుకోలేకపోవడం వలన జ్ఞానాగ్ని ఏర్పడదు. మూడు ఆత్మల జ్ఞానం తెలుసుకున్నప్పుడే శరీరం లోపల జ్ఞానాగ్ని ఏర్పడి కర్మలను కాల్చివేస్తుందన్నారు. కర్మ లేకుండా చేసుకున్నప్పుడు మళ్లీ పుట్టాల్సిన అవసరం లేకుండా పరమాత్మలోకి ఐక్యం అయి అంతటా వ్యాపించి కర్మాతీతుడిగా మారిపోతాం. కర్మ ఉంటే జన్మ, కర్మ లేకుంటే ముక్తి. కర్మలు లేకుండా పోవాలంటే శాస్త్రబద్ధమైన త్రైత సిద్ధాంత భగవద్గీత, బైబిల్, ఖుర్‌ఆన్ గ్రంథాలు చదివి తెలుసుకోవచ్చన్నారు.

**ఎదురాడని జ్ఞానాన్ని బోధించిన ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు**

స్వమతాభిమానం, పరమత ద్వేషం ఏమాత్రం లేని ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు తన జీవితకాలం మొత్తం దేవుడి జ్ఞానాన్ని మానవులకు తెలిపేందుకే వెచ్చించారు. దేవుడి విషయంలో ఎలాంటి సందేహాలు లేనప్పుడే ఆధ్యాత్మిక మార్గంలో ముందుకు వెళ్తారని, త్రైత సిద్ధాంతం ఆధారంగా ఎదురాడని (తిరుగులేని) జ్ఞానాన్ని శతాధిక గ్రంథాల ద్వారా అందుబాటులోకి తీసుకొచ్చారు. కుల, మతాలు మానవులు నిర్మించుకున్నవేనని, మతాతీతంగా దేవుడిని చేరుకోవచ్చని ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు స్పష్టం చేశారు.

**త్రైత సిద్ధాంత గ్రంథాల ఇంటింటి ప్రచారం**

త్రైత సిద్ధాంత భగవద్గీత, బైబిల్, ఖుర్‌ఆన్‌లతో పాటు 100 గ్రంథాలను ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ప్రచారంలో కోదాడ శాఖ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు, వంగాల మహేష్, జాస్తి శివరామకృష్ణ, ముత్తవరపు శైలజ, ఉల్లి అరుణ, ఉల్లి రాము, చల్లా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

### ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో

# కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశం





కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని విజయలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా ఎంపిపి మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో దేవరకొండ నియోజకవర్గంలోనే కాంగ్రెస్ పార్టీ కి అత్యధిక ఓట్లు కొండమల్లేపల్లి మండలం నుండి రావడంలో కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అలాగే ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అదేవిదమైన ఫలితం రాబోతుందని తెలిపారు. ఎన్నిక ఏదయినా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి తమ శక్తి మేర కృషి చేస్తారని ఉత్తమ ఫలితం కోసం తీవ్రంగా కష్టపడుతారని తెలిపారు.త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డ్ మెంబర్‌లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

# గ్రామపంచాయతీ కార్యదర్శి పై విచారణ

### క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహిస్తున్న విచారణ అధికారులు



చండూరు, మేజర్‌న్యూస్ : మున్సిపాలిటీలో తప్పుడు ధ్రువీకరణ పత్రాలు జారీ చేసిన పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని రైతు సేవ సహకార సంఘం డైరెక్టర్ కట్ట బిక్షం, జర్నలిస్టు సాగర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు డివిజనల్ పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విచారణ నిర్వహించారు. తప్పుడు దృవీకరణ పత్రాలు జారీచేసిన కార్యదర్శిని పూర్తి రికార్డులతో హాజరుకావాలని డిపిఓ ఆదేశించినప్పటికీ కార్యదర్శి ఎలాంటి రికార్డులు లేకుండా సమావేశానికి రావడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఆధారాలతో ధృవీకరణ పత్రాలు జారీ చేశారో ఆధారాలు సమర్పించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ధ్రువీకరణ పత్రాలు జారీ చేసిన ఎనిమిది సంవత్సరాలకు ఇంటి స్థలాలు రిజిస్ట్రేషన్ చేసుకోవటం పట్ల వారు అనుమానం వ్యక్తం చేశారు. చండూరు గ్రామపంచాయతిగా కొనసాగిన సమయంలో ఇక్కడ పనిచేసిన ముగ్గురు పంచాయతీ కార్యదర్శులు తమవద్ద పంచాయతీకి సంబంధించిన రికార్డులు లేవని చెప్పటంపట్ల విచారణ అధికారులు విస్మయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రికార్డులు లేకపోవడం పట్ల ఇంకా ఏ స్థాయిలో అక్రమాలు జరిగాయో విచారణ చేయాలని అధికారులు ను జర్నలిస్టులు డిమాండ్ చేశారు. అనంతరం అక్రమార్కులు రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఖాళీ ఇంటి స్థలాన్ని వారు పరిశీలించారు. ధ్రువీకరణ పత్రాలకు, స్థలానికి ఎలాంటి సంబంధం లేకపోవడంతో తప్పు జరిగినట్టు వారు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. అనంతరం సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వెళ్లి తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో ఒకే రోజు తొమ్మిది డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేయడం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తప్పుడు రిజిస్ట్రేషన్ లు అన్ని ఇంచార్జ్ సబ్ రిజిస్ట్రార్ సమయంలో నే కావటం పట్ల అనుమానం వ్యక్తంచేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి ధ్రువీకరణ పత్రంలో పేర్కొన్న ఇంటి నెంబర్లకు, ఇంటి స్థలానికి పొంతన లేక పోవడం పట్ల విచారణ అధికారులు ఆశ్చర్య వ్యక్తం చేశారు. రెండు రోజులలో పూర్తిస్థాయి నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు సమర్పించి అక్రమార్కులపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ అనురాధ, జర్నలిస్టులు వంగూరి నగేష్, కంచర్ల అంజయ్య, ఎజాజుద్దీన్, సంగెపు మల్లేష్, కురుపాటి శ్రవణ్, ఆడెపు పరమేష్, గంట శ్రీను, జక్కలి నాగరాజు, కర్నాటి వెంకటేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.